

# వర్షం వచ్చిన రోజు

## కె.వి.ఎస్. అచ్యుతవల్లి

వానగాలి! పాతికరూపాయల ఫ్లోరెన్ స్వెటర్లో వున్న తనే గజగజలాడ్తూంటే వంటిమీద గుడ్డయినా లేకుండా అప్పిగాడెలా వున్నాడో! ఎల్లి మాత్రం! కొబ్బరినీళ్ళతో నిగనిగలాడే చల్లంగి ఆంజనేయ స్వామివారి విగ్రహంలావుంది. జుట్టుమీంచి వంటిమీదకి జారుతున్న వర్షపునీటి బొట్లని లెక్క చేయకుండా విరిచిన మొక్కజొన్న పొత్తుల్ని కుంపటిలో వేసి మంట చేయటానికి ప్రయాస పడుతూన్నది.

ఇనప్పెటిల వున్న గదిలో కూర్చున్న జయరాం పాతికరూపాయల ఫ్లోరెన్ స్వెటర్లో నోట్ బుక్‌తో కూర్చున్న జయరాం ఈ వర్షపు రోజున వాళ్ళు చేసే పనులే ఎంటర్‌టెయిన్‌మెంటుగా చూస్తూ కూర్చున్నాడు.

ఎల్లి ఎందుకో నవ్వుతుంటోంది. తను దాన్ని చూస్తున్నానని పసిపట్టలేదు కదా! దాని నలని గుండ్రని బుగ్గలు సొట్టలు దేరాయ్. కట్టుకున్న జానెడు గుడ్డలోంచి, దాగని గ్రామీణ సౌందర్యం, చుట్టూ వున్న తా వాళ్ళల్లో ఆ వర్షపు రోజున వుషారు కలిగిస్తోంది!

జయరాం మనస్సులో ఏదో తెలియని భావం, నిరుత్సాహం ప్రవేశించింది! ఈ ఆడవాళ్ళని ఇంత అందంగా సృష్టించిన దేవుణ్ణి ఏమనాలో తోచటంలేదు! తనకి నరకయాతనగా వుంది ఇంట్లో, ఈ మనం దలో తను జన్మంతా నిర్లిప్తతలో గడపాల్సిందేనా? తన ఖర్మ కెవరేం చేస్తారు.

సుందరాంగి అంటే ఎంత అందంగా కన్పించింది ఆ రోజుల్లో! తన కళ్ళని తనే నమ్మలేనంత అందంగా వుండేది! లేత జాజి తీగలాంటి శరీరం కోకిలత్వంలాంటి గొంతు. అబ్బ! ఏదన్నా అంటే నా అందాన్ని నాశనం చేసింది నువ్వే అంటుంది! ఏం లాభం! బొత్తుగా దుర్బల శరీరమైంది దానిది. ఎప్పుడూ మూలుగుతూ ముక్కుతూ వుంటుంది చలికాలం, ఎండాకాలం, వానాకాలం, ఎప్పుడూ ఏ ఋతువూ కూడా రోగం లేనిది వుండదు. దానికి, ఇంత సిరిసంపద కలిగివుండి కూడా ఆరోగ్యమైన శరీరం అవలేదు దానిది. ఎప్పుడూ ఏదో రోగం. ఇప్పుడిప్పుడు అనుమానరోగంకూడా పట్టుకుంది.

ఉదయాస్తమానూ తన కెదురుగా కూర్చొంటుంది. పోనీ కూర్చున్నా ఏవేవో సూటిపోటి మాటలతో బాధపెడ్తుంది. దాన్ని చూస్తూ కూర్చుంటే దానిమాటలు వింటుంటే నాక్కూడా ఏదయినా రోగం పట్టుకుంటుందేమో అని భయమేస్తుంది. తొలి రోజుల్లోలా ఆడుతూ పాడుతూ గడుపుదామంటే దానికి శరీరదుర్బలత! తను కూడా రాదు. తనొక్కడూ బయలుదేరితే అనుమానం! ఇంటికి వచ్చేసరికి లేనిపోని మాటలతో పీక్కుతింటుంది. అసలు దీన్ని చేసుకోవటంతోనే తన మనశ్శాంతికి తర్పణం వదిలినట్లయింది. తన జన్మ దుఃఖపూరితమైంది. తనకి సుఖపడే యోగ్యత నుదుట వ్రాయలేదు. భగవంతుడు! అంతకన్నా ఈ మేడలు మిద్దెలూ వదిలి ఏ రిక్షాయేనా లాక్కుంటే నయం! మనశ్శాంతి నివ్వలేని భోగభాగ్యాలు ఎవరికి కావాలి! ఆ రిక్షా వాళ్ళు నయం తనకన్నా. చీకుచింతా లేని జీవితాలు వాళ్ళవి. ఇంటికెళ్తే వారికి భార్యలు ఎంతో ఆదరంతో మాట్లాడుతారు. పిల్లా జల్లా దగ్గరికి చేరతారు. హాయిగా అప్పిగాడి దగ్గర ఒక అణా ఎల్లి దగ్గర పొత్తి కొనుక్కొని వాళ్ళతో పిచ్చి పిచ్చి కబుర్లతో కాలక్షేపం చేస్తారు బస్సు వచ్చేదాకా. బస్సు వస్తే బేరాలు తగుల్తాయ్ వాళ్ళకి. ఎల్లమ్మ కిటికీ వేపు చూడనప్పుడల్లా ఎల్లమ్మకేసి చూస్తూ కూర్చున్నాడు జయరాం......


* * *

“అబ్బ. ఒకటే వాన. ఎదవది! చలి పుడ్తోంది! ఇంత పొద్దెక్కినా ఇయ్యాళ బస్సు రాలేదేం చెప్మా! బస్సు వస్తే సగానికి సగం పొత్తులు ఎగిరిపోతయ్. అప్పుడు మిగిలినవి కాల్చుకోవచ్చును. ముందస్తుగా కాలిస్తే రేపటికి మిగిలితే బాగోవు. ఆ రెడ్డిగారు బోలంలో కాపేసినారు. ఇంక రానీరు. ఎల్లానో మరి. ఇంట్లో ఆడివోరన అదో రకం. ఎదవసచ్చినోడు. ఇంట్లో గుంగనాగ కూకుంటాడు. ఏ రిచ్చాఐనా నాగకూడదా! అంటే “ఈ శరీరం కట్టాని కొప్పదే” అంటాడు. ఎటో! అన్నదుకని ఇచ్చింది. ఇచ్చినందుకు రొండు తులాల బంగారం అరాయింపుచేసినాడు. ఇంటికొచ్చేటలికి నోరు తెరుచుకు కూకుంటే నా నేట మేసేదికి నిన్న

**PAKCO** ప్ాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును



* బాస్కో-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: "LAMP" **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)

Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

## పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్శనుగురించిన్ని మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము పొందుటకు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేనయెడల పున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోర్కాస్టు మీకు తృప్తిగా నుండనియెడల సొకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

## అశోకా అమ్లా రత్నత్రయము

**అశోకాఆమ్లా హేరాయిల్**
**పొమేడ్-బ్రిలియన్‌టైన్**
**నల్లనికురులకు**
**బల్లనిగుణమునకు**




**విజయ కెమికల్స్.. మద్రాసు-7.**

ప్రతి పట్టణమందును ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము

రాతిరి కూడు లేకపోతే లేదు. ఇప్పుడీ పాత్తులు తీర్చి పోవాలి. ఓ రూపా డబ్బులు నాకగింజ కొనుక్కొని గంజి కాచుకోవాలి. మిగతాయి సందల్ల కొట్టి ఉర్రాట్ల ఆడుకునే పోటి కట్టు కొత్త కుర్రోళ్ళంతా ఎగబడిపోతరు" అనుకుంది ఎల్లమ్మ. రివ్వుమని చలిగాలి వీచింది. ఎల్లమ్మ ప్రాణం గిజగిజలాడింది.

"ఏరో! అప్పన్న మావా! కునికిన్న టనిలు పోయ్యి! కడుపు గిజగిజలాడున్నది. దిక్కు లేని పలికి" అని కేకేసింది.

"రొండు పాత్తు లిట్టా పడెయ్యి ఇస్తాను. గదు" అన్నాడు అప్పిగాడు. తడిసిన తువ్వాలు పిండుకుంటూ. ఎల్లమ్మ రెండు పాత్తులు తెచ్చిచ్చింది.

"రెండు బొగ్గలియ్యి మావా! నిప్పు చల్లారిపోవాది" అంది ఎల్లి.

"ఏమే! ఎల్లెల్లు. రెడ్డిగారి పొలంలో పాత్తులూ, ఈడ నా బొగ్గులూ నీకు డబ్బులా? బొగ్గుల కుంపటి మయిదణాలు. కొనలేక ఫసుకే' అన్నాడు అప్పన్న.

"అటాగంటవేరా? మూంగ వచ్చినోడా! నీకు నోట్లో ఎప్పుడు పీడంటే అప్పుడు బాగాకు తుంపు ఇయ్యాలా నేను! వచ్చేపొద్దు రెండణాలు తెచ్చుకున్నాను. అప్పుడే నీకింద సగం అయిపోనాది. సిగ్గులేనోడా!" అంది రుసరుసలాడుతూ.

"ఒరయ్యోయ్! మీరిట్టా కొట్టుకుంటూ కూర్చోండి. బస్సు వచ్చేసినాది" అన్నారు రిక్షావాళ్ళు.

ఎల్లమ్మ గబగబా పమిట బిగించి ఇవతలికి వచ్చింది. వెనకగా అప్పన్న వచ్చేశాడు. రిక్షావాళ్ళు హుషారుగా ఈలలు వేస్తూ చప్పట్లు కొట్టారు. ఎల్లమ్మ మొహం జేవురించింది. అప్పన్న వెక్కిరింతగా చూశాడు వాళ్ళవంక. "ఏంట్రా అది? వెధవాయిల్లారా?" అన్నాడు. "అది కాదల్లా! మీరిద్దరూ అట్టా కొట్టుకుంటూ కూర్చోబోతే ఓ తావేసుకుని ఓ ఓటేలు తెగదియ్యండ్రా. ఎల్లిని ఇడ్లీలు వెయ్యమను. నువ్వు "టీ" కాయి. సరిపోతాది" అన్నాడో రిక్షావాడు.

"ఒరయ్యో! మాటలు తిన్నగా రానీ! మా మావ లేను విన్నాడంటే ముక్కు లిరగదంతాడు" అంది ఎల్లి మూతి సాగదీసి.

"ఏమే! ఎల్లీ! కబుర్లాడుతావు మహా! పంజేసి కూడెట్టలేనోడు. నువ్వు పెట్టేవోణ్ని నూకుతుంటే తంతాడా! ఎలా తంతాడో చూస్తాగా! నీ కట్టం తినేదికాక తిన్నటం కూడానా ఎదవమొగనికి?" అన్నాడు దర్జాగా అప్పన్న తను మహారాజైనట్టు. ఎల్లి తనిచ్చే మహారాజ్యాన్ని కొలదన్నట్టు

చూశాను ఎల్లి వేపు.

ఎల్లమ్మ గబగబా చెట్టు క్రిందకేరి తన కుంపటిదగ్గర చతికిలబడింది. అప్రయత్నంగా మేడ కిటికీవెంపు చూసింది తనకేసి చూస్తున్న జగన్నాథం అగపడ్డాడు.

ఇయ్యాల బాబుగారు కూకున్నారు కిటికీ కాడ. రోజూ ఆయనగారు కూకునే వోరు. పలునాటి సిలుకు కోకలు కట్టుకుని జూటిరగా సెకని కూకునేది. వాళ్ళ డైవోరు మరాపామి గానేను కొమాను. యియ్యాల బాబుగారు సైకిల్ల నేగు. అడ్డోసి ఒపాలి ఇమ్మని అర్గూపాలి చేతిలో ఏసేవోడు. "ఎల్లి! జీతం రాగానే వోయిల్ కోక కొనిస్తా నీకు. మా అమ్మగారు బాబుగారు "పూట్' కెళ్ళేప్పుడు నిన్ను కారో పాలేమకి తీసుకెళ్తాను అప్పుడు నువ్వు వోయిల్ కోక కట్టుకోని రావాలి. తెలుసా? ఏది ఒపాలి ఇల్లాపడేయ్యి" అనేవాడు. తను నవ్వుతో గుంటలు పడ్డ వాడి కళ్ళల్లో ఎల్లితో కారులో సినిమా ప్రయాణపుటూహ ఒక జీవకాంతిలా గుర్తుకొచ్చి మెరిసేది.

"పూటీ ఏంటిరా? పూరికి అనక?" అనేది ఎల్లమ్మ.

"గొప్పోళ్ళు, పదువుకున్నోరు పూటే అంటారే పూరిని" అని వివరంగా తెలియజెప్పేవాడు.

ఏది? ఇంకా బస్సు రాలేదు. అబ్బ పొద్దెక్కి పోతాది! ఆడిచ్చిన టీ నీళ్ళు అప్పుడే అరిగిపోనాయ్! ఇంటిదగ్గర నూకలు ముసురుతీసి గంతులేస్తాడు ఆకలికి! పుట్టి ఆ పరోజనుడు! నాంగ మీద మమకారం వగలుకురాలేగు తను! నవ్వు వచ్చింది ఎల్లికి. గలికి మొకాళ్ళ చుట్టూ చేతులు బిగించి కుంపటి దగ్గరగా వచ్చి కూర్చుని నవ్వుకుంది.

* * *

అబ్బ! ఒకటే చలి. వర్షం. దిక్కుమాలిన కరవు! ఇప్పటికి ఎన్నిసార్లు నిప్పుపెట్టవలసొచ్చిందో, అన్నిసార్లు చప్పగా చల్లారిపోయింది. ఇంకా బస్సు రాలేదు. తెచ్చుకున్న బొగ్గులన్నీ అయిపోయాయ్. రోజూ వాళ్ళు వాలుగు బస్సులు వెళ్ళాక రంకె అందులో ఇద్దరిద్దరు చొప్పున ఒకడు అరణా చెల్లిస్తాడు. చేతిలో వున్నది అరణా. అణా బీడీలవాడు కొల్చుకుపోతే తను పనిచేయలేదు ఈ చలిలో. తనింటిదగ్గరున్న "తనటమ్మ" వచ్చినప్పుడు చామంతిపూలు తెచ్చిపెట్టమంది. అల్లి ఇన్నూటొక్క ఏదో మాటంగంట. అసదయినా కాలికి వలబయ్ రూపాయలు సంపాయిస్తోంది. వల్లపున్నా ఎప్పుడూ తెల్లటిబట్ట లేసుకుని నవ్వుతూంటుంది.

"ఏంటి విశేషాలు అప్పారావు!" అన్నప్పుడల్లా తనగుండె జలుమంటూంది. పుహు. తన అంత కులహాడుడు తండి నిర్భాగ్యపు జన్మ. పుకు తనటమ్మ నదున్న పిల్ల. రోజు పోలీసు బాబయి నా కళ్ళ కద్దుకుంటూ పెళ్ళి చేసుకుంటాడు. తను ఈ నిర్భాగ్యపు బ్రతుకులో తొందరు రెండు రూపాయల నా సంపాయించలేకపోతున్నాడు. ఇంతకంటే లాభసాటి పనులు తనకు కనిపించటంలేదు. ఇంట్లో ముసిలింత గంజి కాచివోస్తోంది కనుక సరిపోతోంది. అదికొస్తా పుటక్కు మంటే తనకేంకాను? ఎవర్నడిగినా రెండుమూడు తులాల బంగారం పెట్టేకాని వల్లకోదంటారు. ఎక్కడ్నించి తెస్తాది?

అనుకోకుండా మేడకిటికీకేసి చూశాడు అప్పిగాడు. ఇయ్యాల అమ్మగారు పేరు కావోసు! అయ్యగారు కూకున్నారు కిటికీకాడ. అరికెం పెట్టిపుటిన బాబులు! యేంకేలు కట్నాలతో రత్నమాణిక్యం లాంటి ఆడపిల్లల్ని, అరిపాదాల ముంగుసు తెసాగు అరుసగుపునపే తోజాల్లోనే ఇంటిచుటూ తిరిగేవోరు. రెండుజడల ఆడపిల్లలు! పక్కోని సుక్కలు! అదురుట్టమంతులు! అమ్మగోరు చూస మువ్వటగా తూరిగనాగ వుంటారు! కిటికీ ముందు కూకుంటే ఏ సినిమానో చూస్తూ జాసినటుంటది మణుసుకి. అవినాగ కార్లో తిరగనిపోతే మానె, ఇంట్లో గంజి కాచిపోసే దిక్కుకూడా లేకుండా వుంది. ఛీ! దిక్కుమాలినజల్మ! ఎందుకు పుట్టించాడో భగమంతుడు! ఛ!" బల్లదగ్గరగా వెళ్ళి టీకెటిలు డబ్బాకింద కుంపటిలో బొగ్గులు అటూఇటూ కదిపి మళ్ళీ గేడువెంపు చూస్తూ కూర్చున్నాడు, అప్పిగాడు నిర్వేదంగా...

"ఇష్...అబ్బ...ఇంతచలేమిటి? మళ్ళీ టెంపరేచర్ వచ్చిందేమో! వర్షం ఇంక తగ్గలేదు! అగో ఏమండోయ్! మీరు ఇక్కడే వున్నారా? ఇంకా రేడియో రూంలో వున్నారనుకున్నాను. కొత్త "బోయ్'ని పిలిచి కేజ్జీళ్ళు బవల్ వట్రా మనండి కొంచం మొకాళ్ళకి మా పెరావి కాపు పెసుందేమో! అమ్మమ్మని పైకి పంపించండి. వంటవాడిలో కొంచెం బ్రాందీ కలిపి పంపించమని చెప్పండి. ఇదుగో మిమ్మల్నే! అబ్బ...అయ్యో...వినిపించదా? రెంభర్త? కిటికీదగ్గర పారావేశారేం. ఇవ్వాళ మనోరంజనిగారి వస్తానన్నారా ఏమిటి! కేడు కైరిప్పోతారేండి. మహాప్రభో! నాలుగు పిడతలు కొట్టుకుంది. మీతో నాగలేః! అబ్బన్న తగలడుతుందేమో! దాంట్లో ఆగడగారు గరుడుతుందేమో! అని మీరాలి, నేనరగని భాగోత మేమిటి! ఏదయినా అంటే ఓ చూపు చూస్తారు. నాకేమి కోరాలు మిరియాలు నూరుతూ, నేనూ లే ఏమనమంటారు చెప్పండి ప్రతి దృశ్యాలు చూస్తున్నారు అనుకోవాలా? ఈ వర్షంలో ప్రక్కలేమిటి నాబొంద! ఆ రోజుల్లో ప్రేమో ప్రేమ అని నాచుట్టూతిరిగితే "ప్ర" అన్నాను. ఆనందపురం యువరాజా మాజేకు నాకోసం పడిగాపులు పడాడు. ఇప్పుడేం అనకుంటేలాభం! నా ఖర్మ ఇలా రాసిపెట్టాక!



గ్రైపెండ్
బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7
56-TG

డాక్టర్ డిగ్రీ పొందండి !
ఇంటిలో తీరికగా కూర్చొని వుంటే ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homoeo-pathic College, (AWM) Jullundur City.






మీ దగ్గు త్వరితంగా పోవును






గొంతు నొప్పి,
ఏ. జ. వుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
SPY.35-TEL
హోల్ ఏజెంట్లు: బాషా & కంపెనీ, 86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు1.

పనిలోనైన ఆటయందైనా
వుండే బాలబాలికలకు...



గ్లూకోవిటా
అధిక శక్తి నిచ్చును




గ్లూకోవిటాను, టీ, కాఫీ, పాలు, చల్లని పానీయములలో వేసి సేవించండి. ఒక కప్పు లేక గ్లాసుకు ఒకటి నుంచి మూడు టీ చెంచాలవరకు వేసి కలపండి సులభంగా కరగిపోవును.

✱ గ్లూకోవిటా పెద్దవారికి కూడా కావలెను!

మీరు పనిలోనైనా ఆటయందైనా అతి చురుకుగానున్నప్పుడు మీ శరీరానికి కావలసినట్టి నెత్తురు చక్కెరలను అది సమకూర్చును. ఎదిగే పిల్లలకు దివ్యమైనది. రోజు భుజించే ఆహారమునకు అదనపు అనుబంధము. మీరు బాగా ఆరోగ్యంగా వుండాలంటే ప్రతిరోజూ గ్లూకోవిటా సేవించండి.

గ్లూకోవిటా
అధికశక్తి కోసం

కార్న్ (ప్రాడక్ట్స్) కో., (ఇండియా) ప్రయివేట్ లి.

భారత దేశమునకు ఏజెంట్లు: ప్యారీ అండ్ కో. లిమిటెడ్.

# వర్షించిన రోజు

జయరాం మెల్లిగా కదిలాడు...సునంద కిటికీదగ్గరగా కుర్చీలాగుకు కూర్చుంది. వాన జల్లు కొంచెం ఎక్కువయినది. ఎదురుగా గంగరావిచెట్టుక్రింద ఎల్లమ్మ గుట్టూ రిక్షావాళ్ళుమూగారు. అప్పిగాడు పింగాణీ కప్పులోని 'టీ' ని సాసరలోనికి వంచుకుని పీనాసిలా కొద్దికొద్దిగా చప్పరిస్తున్నాడు.

ఎల్లమ్మ నవ్వుకుంటూ, కాల్చినపొత్తులు రిక్షావాళ్ళకి పంచేసింది "ఏమాంవా! ఆటీనీళ్ళు ఈళ్ళందరికీ పొయ్యి! ఇయ్యాల ఒక్కు వచ్చేది కాపడ్డంలేదు. అంతకంతకు వర్షం జోరెక్కువయ్యేలాగుంది" అని కేకేసింది.

"నీకేంటే? ఎగనుదేవుని. నీలా అప్పనంగావస్తే నేనూ దానధర్మం చేద్దును. ఇయ్యాల్టికీమా పిట్ట డొక్కె వున్నాపగే! నేను వాటేస్కెళ్ళి వుత్తికేపోయ్యారు" అంటున్నాడు అప్పిగాడు.

"హు. పాపం వాళ్ళు. వాళ్ళ జీవితాల్లో ఆహారసమస్య తప్పితే ఇంకేం సమస్యలు వుండవు. తనకు ఆహారసమస్య లేదంటే అన్నీ గొప్పగా. ముఖ్యంగా భర్తనిరాదరణ భరించలేనిదిగావుంది. పోనీ చచ్చిపోదామన్నా చావలేకుండా వున్నది రోగాలు తనని జీవచ్ఛవం చేశాయి.

ఇన్ని భోగభాగ్యాలు తనమనస్సుకు సుఖశాంతులు చేకూర్చలేకపోతూయంటే తన మనస్సులో ఏదో లోపం వుందన్నమాటేగా! తను అన్నమాటలు అన్నీ విని వూరుకుంటారు. ఎదురాడుతారంటే బాగుండు. ఒక్కసారైనా, 'ఏమిటీ నీవాగుడు' అని కోప్పడితే తనమనస్సుకు వుపశాంతి లభిస్తుందేమో! అలాని సీజంగా నిర్వేదంగా చూసేచూపు తను భరించలేకపోతూంది. తను చేసేపనులు మూర్ఖంగా అనుపిస్తుంది తానుకోరేదేమిటి? తిరస్కారం, విసుకు, గర్వమూనా—?

ఏమో వాళ్ళుపగలల్లా పనిచేసి కడుపుకోసం. కరకరలాడే కడుపుకోసం వగాపగా బ్రతుకుల్ని పూర్తిచేసుకోటం కోసం పోరాడి ఆ పోరాటంలో అలిసిసొలిసి సొమ్మసిల్లి రాత్రయ్యేసరికి నిద్రాదేవతఒడిలో నిశ్చింతగా వాలిపోతారు. తను శరీరకష్టం లేకపోయినా మనోపరిశ్రమ ఎక్కువయ్యి దేహానికి మనస్సుకి శాంతి లేకుండాపోతోంది. తను ఏనాటికైనా వాళ్ళలా బ్రతకగలదా? తననీ పోషిస్తోన్న గాలి కదిలిపోతుయ్యా? అప్రయత్నంగా కంట నీరుతిరిగింది...ఆ నీళ్ళు చెక్కిళ్ళను తుడవటానికికూడా ఓపికలేనట్టుగా కూర్చున్నది సునంద. ఏకధాటిగా ధారాపాతంగా కురుస్తున్న వర్షానికి నిలవలేక గంగరావిచెట్టు ఆకులు గలగలలాడాయ్. ఆకుచివర్లనుండి వర్షపునీళ్ళు జలజలా రాలాయ్.